www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 09 | జూన్ | 2026 పేజీలు : 8

## భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి



-విలువ పెరిగిన భూములు
-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదలకు ప్రాధాన్యత
-రూ.97 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్ పనులకు శంకుస్థాపన
-రూ. 30 లక్షలతో నిర్మించిన పశు వైద్యశాల భవనం ప్రారంభం
-వివిపాలెంలో పర్యటించిన మంత్రి తుమ్మల

2 లో

# సారూ.. కోటరీతో జరభద్రం..!



-తప్పుదారి పట్టిస్తున్న ప్రధాన అనుచరులు
-దూరమవుతున్న నిజాయితీపరులు, నమ్మకస్తులు
-అబాసుపాలు వెనుక అసలు హస్తం కోటరీదే..

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఇప్పుడు కోటరీలు కొంప ముంచుతున్నాయి. కోటరీ సభ్యులు తమ స్వార్థం కోసం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారు. దీనితో ప్రజలు నష్టపోవడమే గాక కోటరీపై ఆధారపడిన వారు అబాసుపాలవుతున్నారు. ప్రజల్లో తమ పరపతిని కోల్పోతున్నారు. అనేక సందర్భాల్లో అనేక మంది విషయంలో ఈ సంగతి రుజువైన ఎందుకో ఇంకా కోటరీపై ఆధారపడుతున్నారు. అలా అని కోటరీలో నమ్మకస్తులను ప్రజాశ్రేయస్సు కోరే వారిని ఉంచుకుంటున్నారంటే వందిమాగదులు వంతపాడే వారు తప్ప అసలు విషయాన్ని చేరవేసేవారే ఉండడం లేదు. అటువంటి వారు ఉన్న కోటరీలో ఇమడలేకపోతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఒక స్థాయి కలిగిన రాజకీయ నాయకుల చుట్టూ కొందరు చేరడం ఆనవాయితీగా వస్తుంది. వారు అసలు విషయాన్ని ప్రజాప్రతినిధులకు, అధికారులకు, రాజకీయ నాయకులకు చేరనివ్వరు. ఒకవేళ వారికి చేరి అడిగినా అంత తప్పుడు సమాచారమే ఇస్తుంటారు. ఈ కోటరీ వల్ల ప్రజలకు ఏమి నష్టం నష్టపోయేది కోటరీని నమ్మినవారే కదా అని ఎవరైనా అనుకుంటే పొరపాటే. అసలు నష్టం పేదలకే. గతంలో ఒక ప్రజాప్రతినిధి చుట్టూ ఇటువంటి కోటరీ చేరి అసలుకే ఎసరుపెట్టింది. ప్రజాప్రతినిధి తెలియకుండానే అధికారులను తమ గుప్పెట్లో తీసుకుని ఇష్టానుసారంగా ఆక్రమణలు, కూల్చివేతలు చేపట్టారు. చివరకు

మిగతా 2లో..

### సింగరేణి కార్మికలోకానికి
## కొమరయ్య సేవలు చిరస్మరణీయం




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సింగరేణి కార్మిక లోకానికి మనుబోతుల కొమరయ్య (యూనియన్ కొమరయ్య) అందించిన సేవలు చిరస్మరణీయమని. ఆయన కార్మికుల హక్కుల దిక్సూచి అని సింగరేణికాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద సోమవారం వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి,

మిగతా 2లో..

- కార్మిక హక్కుల దిక్సూచి కొమరయ్య
- కూనంనేని సాంబశివరావు
- ఘనంగా కాంస్య విగ్రహావిష్కరణ
- జోహార్లు అర్పించిన కార్మిక లోకం

## కబుర్లు చెప్పేందుకు కాదు ప్రజాదర్బార్

-సమస్యల పరిష్కారమే లక్ష్యం
-మంత్రి పొంగులేటి

2 లో





## కార్మికులను కట్టుబానిసలుగా చూడటం సరికాదు




- సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం
- యాజమాన్యానికి నేడు సమ్మె నోటీస్
- విలేకరుల సమావేశంలో కూనంనేని

2లో..

# సారూ.. కోటరీతో జరభద్రం..!

(మొదటిపేజీ తరువాయి)

కోటరీ మొత్తం ఎన్నికల ముందర గోడ దూకింది. ఇటువంటి వ్యక్తులలో కొందరిని అవతలి పక్షం అడ్డుకోవడంతో పోయే మార్గం లేక మిన్నకున్నారు. ఈ కోటరీలు ఎవరి మాట చెల్లుబాటు అవుతుందో, ఎవరు అధికారానికి దగ్గరగా ఉన్నారో వారి పంచన చేరడం మొత్తం వ్యవస్థను తామే నడిపిస్తున్నట్లు దర్పం ప్రదర్శించడం చేస్తుంటారు. విషయాన్ని కోటరీ దాటి ఆ మంత్రికో అధికారికో ఆ రాజకీయ నాయకునికో చేరవేయడం ఇప్పుడు గగనమైంది. ఒకవేళ ఏదో తిప్పలు పడి అక్కడికి చేరిస్తే ఆ ప్రజాప్రతినిధి లేదా రాజకీయ నాయకుడు తిరిగి కోటరీనే వీరి పరిస్థితి ఏమిటని అడగటం, కోటరీ సభ్యులు తప్పుదారి పట్టించడం ఇప్పుడు ఆనవాయితీగా మారింది. ఇప్పుడు ఖమ్మం జిల్లాలో ఇటువంటి పరిస్థితే ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులను తెచ్చిపెట్టింది. ఓ మంత్రి దగ్గర ఉన్న కోటరీ ఇప్పుడు నగర ప్రజలను ఇబ్బందులు పెడుతుందని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ మార్గాలు, అక్రమార్కులను దరి చేరనివ్వని ఆ ప్రజాప్రతినిధి ఇప్పుడు ఈ కోటరీ వలలో చిక్కుకున్నారని గడిచిన ఏడేనిమిది నెలలుగా ఈ కోటరీకి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోలేకపోతున్నారని సమాచారం. ముఖ్యంగా భూ ఆక్రమణలకు సంబంధించి కోటరీలోని కొందరు సభ్యులే ఆ ప్రజాప్రతినిధిని తప్పుదారి పట్టిస్తున్నారని ఆ పార్టీకి చెందిన నేతలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోటరీలోని మరి కొందరు పార్టీలోని మొదటి శ్రేణి నాయకత్వాన్ని పక్కన పెట్టి ద్వితీయ శ్రేణిని కూడా దరి చేరనివ్వకుండా తృతీయ శ్రేణి నాయకులతో ఆహా ఓహో అనిపిస్తూ పార్టీలో విభజన తీసుకు వస్తున్నారన్న ఆరోపణ వినవస్తుంది. ఐదారు నెలలుగా భూ ఆక్రమణలు అధికార పార్టీ నేతల్లో గుబులుకు ఈ కోటరీయే కారణమని తెలుస్తుంది. భూ ఆక్రమణల విషయంలో అధికారులను ఈ కోటరీ సభ్యులే శాసిస్తున్నారని తెలుస్తుంది. ఇక మరో మంత్రికి సంబంధించి క్షేత్రస్థాయిలో మండల నాయకులే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారని సమాచారం. ఒక తహసీల్దార్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఉన్నా తహసీల్దార్‌తో చేయి కలిపి ఆ ప్రజాప్రతినిధికి తెలియకుండానే ఓ నేత మొత్తం వ్యవహారాన్ని చక్కబెడుతూ తాను చక్కబెట్టుకుంటున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇక కొన్ని చోట్ల కుటుంబ సభ్యులు, బంధువులు మొత్తం పాలనను తమ చేతిలోకి తీసుకోవడం కూడా విమర్శలకు తావిస్తుంది. అధికారుల విషయంలోనూ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. అధికారులు తాము నమ్మే ఒకరిద్దరిపై ఆధారపడటం వారి ద్వారానే మొత్తం సమాచారాన్ని సేకరించి పనులు చేస్తున్నారన్న దానికి పలు ప్రభుత్వ కార్యాలయాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఈ కోటరీలతో నమ్మకస్తులు దూరమవుతున్నారు. ప్రజలకు ఓ తప్పుడు సమాచారం వెళ్తుంది. పాలనకు సంబంధించి కూడా వ్యవహారం మొత్తం పక్కదారి పడుతుందన్న ఆరోపణల నేపథ్యంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తమ కోటరీ పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. అన్నింటికి మించి ఈ కోటరీ ఎవరి మాట చెల్లుబాటు అవుతుందో, ఎవరు అధికారంలో ఉన్నారో వారి చుట్టూ లతలా అల్లుకుంటుంది. అధికారం కోల్పోయిన, మాట చెల్లుబాటు కావడం లేదని పసిగట్టిన వెంటనే ప్లేటు ఫిరాయిస్తారు. ఇందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక సాక్ష్యాలు ఉన్నాయి. ఇప్పటికైనా ఈ విషయంలో పునరాలోచన చేసి ప్రజలకు మేలు జరిగేవిధంగా పాలన సక్రమంగా సాగేవిధంగా నడుచుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నేతలపై ఉంది.

# సింగరేణి కార్మికలోకానికి కొమరయ్య సేవలు చిరస్మరణీయం





(మొదటిపేజీ తరువాయి)



స్వాతంత్రసమరయోధులు కొమరయ్య కాంస్య విగ్రహాన్ని ఆయన ప్రతిష్టించి మాట్లాడారు. నేడు సింగరేణి సంస్థలో కార్మికులు నుభవిస్తున్న అనేక హక్కులు కొమరయ్య పోరాటాలతోనే సాధ్యమయ్యాయని. కార్మికుల సంక్షేమ కోసం వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. సంస్థలో 8 గం.ల పని విధానం సాదించిన ఘనత ఆయనదే అన్నారు. నాటి రోజుల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్ట్ విధానాన్ని కొమరయ్య తన వీరోచిత పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపారని గుర్తు చేశారు. ఆ నాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు, బాలకార్మిక వ్యవస్థను స్వస్తి పలికించారని తెలిపారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా మంజుదాస్, దుస్‌గుప్తా, రఘునాద్ రెడ్డి అవార్డుల ద్వారా పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మె పోరాటాల ద్వారా ఆయన కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టారన్నారు. పలు జాతీయ వేతన ఒప్పందాలు, చారిత్రాత్మక సమ్మె పోరాటల ద్వారా నల్లసూర్యులైన కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కొత్తగూడెం ప్రాంత సంఘటిత, అసంఘటిత కార్మికులను ఏకం చేసి ఎన్నో పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని, కార్మికునికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా ఇచ్చిన మహానేత అన్నారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట కొమరయ్య కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది నిజమైన కార్మిక నాయకునికి దక్కిన గౌరవం అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎకేసే సాబీర్ పాషా మాట్లాడుతూ కొమరయ్య పోరాట పటిమను అందిపుచ్చుకుని కార్మిక వర్గ పోరాటాలకు, న్యాయమైన డిమాండ్ల సాధనకు పాటుపడాలని చెప్పారు. నిజమైన కార్మిక నాయకుడు కొమరయ్యలాగా ఎప్పటికీ కార్మిక లోకం గుండెల్లో పదిలంగా ఉంటారని, ఆయన ఆశయాల సాధన కోసం అంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు కొరిమి రాజ్ కుమార్, మిర్యాల రంగయ్య, వంగా వెంకట్, జి వీరస్వామి, ఎస్‌వి రమణమూర్తి, వి మల్లిఖార్జున రావు, కేసారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఫహీమ్ దాదా, కొమరయ్య కుటుంబ సభ్యులు శైలజ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను కట్టుబానిసలుగా చూడటం సరికాదు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కార్మికుల శ్రమ శక్తితో మనుగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ, అదే సంస్థల్లో అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికులను ప్రభుత్వాలు, యాజమాన్యం కట్టుబానిసకలు కూడటం సరైంది కాదని, కార్మిక సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. రెండురోజులుగా వర్కర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు రుద్రంపూర్‌లో ఆర్‌సిఓఏ క్లబ్‌లో జరిగాయి. చివరి రోజు సోమవారం ఆ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేసిన విలేకరుల సమావేశంలో కూనంనేని మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణిని బంగారుబాతులా వాడుకుంటున్నాయని, సంస్థ మనుగడకు పాటుడుతూ ఉత్పత్తిని, ఆదాయాన్ని పెంచే మార్గాలను వదిలిపెట్టి సంస్థలో ఉన్నదాన్నంతా దోచుకుని సంస్థ మూసివేసే దశకు చేరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునిక యంత్రాల ద్వారా సంస్థ పనులు చేయించి కార్మికులు లేకుండా చేయలనే ఉద్దేశ్యంతో ఉన్నారని చెప్పారు. ఇక్కడ ఇత్పత్తి అయ్యే బొగ్గులో నాణ్యత లేదనే సాకులు చూపుతున్నారని, నాణ్యత, నాణ్యత తక్కువగా ఉన్న బొగ్గును కలిపి అవసరమైన పరిశ్రమలకు విక్రయించేందుకు దృష్టి సారించాలని చెప్పారు. దీనిని సాకుగా చూపి సింగరేణి మనుగడను దెబ్బతీయాలని చూస్తే ఊరుకోమని చెప్పారు. సంస్థ నష్టాల్లో నడుస్తోందంటూ చెబుతున్నారని, ఎవరి వల్ల నష్టాలు వచ్చాయని, ఎందుకు వస్తున్నాయని, దానికి కారణాలు ఎంటో తెల్పాలన్నారు. ఈ 12 ఏళ్ల స్వరాష్ట్రంలో గత, ఈ ప్రభుత్వంలో వచ్చిన ఆదాయం, లాభాలు, ఖర్చుల పద్దుపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నష్ట నివారణ చర్యలు చేపట్టకుండా చోద్యం చూడటం సరైంది కాదన్నారు. సింగరేణి వ్యాప్తంగా చేపడుతున్నప్రాజెక్టులకు కార్మిక నేతలు కొమరయ్య, శేషగిరి రావు, విఠల్ రావు పేర్లను పెట్టాలని డిమాండ్ చేశారు. సంస్థలో మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, సొంతింటికి రుణసదుపాయాన్ని కల్పించాలని, డిపెండ్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిపార్ట్మెంట్ పోస్టులు భర్తీ చేయాలని, సహజన మరణం పొందిన వారికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, 30డిమాండ్ల సాధనకు గుర్తింపు సంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ మేరకు సోమవారం యాజమాన్యానికి సమ్మె నోటీస్ అందిస్తున్నామని, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయకుంటే ఆర్‌టిసి సమ్మెకు మించిన సమ్మెను చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మిర్యాల రంగయ్య, ,కెసారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య, వంగా వెంకట్, వీరస్వామితో పాటు అన్ని ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి





**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** భావితరాలకు ఉపయోగపడేలా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను అత్యున్నత నాణ్యతతో చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి రూ. 97 లక్షలు సుడా నిధులతో జగ్యాతండాలో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైన్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 30 లక్షలతో నిర్మించిన పశు వైద్యశాల భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిపాలెం గ్రామంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని తెలిపారు. 1982లో దివంగత ఎన్‌టిఆర్‌తో కలిసి తొలిసారిగా ఈ గ్రామానికి వచ్చి భోజనం చేశానని గుర్తు చేశారు. ఎన్‌టిఆర్ ప్రభుత్వ కాలంలో ఈ గ్రామంలో ఎత్తిపోతల పనులు చేపట్టమని అనంతరం ప్రతి ప్రభుత్వ హయాంలోనూ ఈ గ్రామాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్ నిర్మాణంతో ఈ గ్రామంలోని భూముల విలువ కోట్లల్లో పెరిగిందన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే గ్రామాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రి సూచించారు. వివిపాలెం గ్రామాన్ని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. మండల పశువైద్యశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించాలని ఆర్డీవోను ఆదేశించారు. అర్హులైన పేదలకు గృహస్థలాలు అందించేందుకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. చేసే అభివృద్ధి పదికాలాల పాటు మన్నేలా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ మండల ఉప కేంద్రం స్థాయిలో వివిపాలెంలో పశు వైద్యశాల నిర్మించడం ఈ ప్రాంత ప్రాధాన్యత తెలియజేస్తుందన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. పశు సంపద రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని తెలిపారు. ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు అధ్యక్షతన జరిగిన సభలో సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి ఖాదర్‌బాబా, సర్పంచ్ కాపా ఆదినారాయణ, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకటరెడ్డి, పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ బి. పురందర్, వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య, ఉద్యానవన శాఖాధికారి మధుసూదన్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్‌కుమార్, ఎంపివో శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఆత్మ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, జెవివో టి. కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబుర్లు చెప్పేందుకు కాదు ప్రజాదర్బార్

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** గత పాలకులలా...సొల్లు కబుర్లు చెప్పుకునేందుకు కాదని, పేదోడి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాధర్బార్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని సెయింట్‌జోసఫ్‌స్కూల్‌లో ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా 17వార్డుల ప్రజల నుంచి వినతులను మంత్రి స్వీకరించారు. తొలుత జయజయహే తెలంగాణ పాటతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు.. ప్రజల ఆశీర్వదంతో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమం జోడెద్దుల గుర్రంలా పరుగెడుతుందన్నారు. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్ర ఆర్థిఖ పరిస్థితి సరిగా లేకపోయిన రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతుందన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా పెద్దోడు తినే సన్నబియ్యాన్ని పేదోడు తినలని సన్నబియ్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే తపనతో సూమారు 63వేల కోట్ల రూపాయలను సున్నవడ్డీకి డ్వాక్ర గ్రూపులకు ఇవ్వడం జరిగిందన్నారు. పేదోడి ఆత్మగౌరవానికి ప్రతీకైన ఇండ్లను ఇందిరమ్మ ఇంటిపేరుతో ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఓ చెల్లమ్మ నాకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చిందని సంతోషంతో కండ్లు చమ్మగిల్లాయి. అది చూస్తుంటే నా కళ్లు కూడా ఆనందంతో చమ్మగిల్లాయన్నారు. త్వరంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేందుకు సంతకం కూడా చేశానని, అర్హులైన ప్రతి ఒక్కరు నిర్మాణం చేసుకోవచ్చునన్నారు. తక్కువలో తక్కువ ప్రతి నియోజకవర్గానికి రెండువేల ఇండ్లను ఇస్తున్నట్లు తెలిపారు. పది సంవత్సరాలు పాలించిన గత పాలకులు ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేకపోయారని, కేవలం కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టారన్నారు. గత పాలకులలా ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తూ చేస్తున్న ఆరోపణలలా ప్రజా ప్రభుత్వం తిరిగి విమర్శలు చేసే సమయం లేదన్నారు. అనంతరం స్వయంగా అప్లికేషన్లను స్వీకరించారు.

**అధికారుల అప్రమత్తత :** పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి అప్లికేషన్లు తీసుకుంటుండగా ఒక్కసారిగా వర్షం వచ్చింది. ఈ క్రమంలో అప్రమత్తమైన అధికారులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అప్లికేషన్లను స్వీకరించారు. అలాగే కౌన్సిలర్లు అప్లికేషన్లను తీసుకున్నారు. అయితే వార్డుల వైజ్‌గా ఇవ్వలేకపోయం అని అప్లికేషన్‌దారులు ఆందోళన చెందారు. దీనిపై కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా...అప్లికేషన్లలో వార్డువైజ్‌గా నెంబర్ వేసిం ఉంటాయని, వాటన్నింని వేరు చేసి మంత్రి ఆదేశాల మేరకు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్‌సి మంగళంపూడి వెంకటేశ్వర్లు, డిఇ రాజేష్, విద్యుత్‌శాఖ ఏడీ కోక్యనాయక్, ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు, ఎంపిడీఓ రవికుమార్, కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఛైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ ఛైర్మన్ తమ్మినేని నవీన్, మద్దులపల్లి మార్కెట్ ఛైర్మన్ భైరు హరినాథ్‌బాబు,మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ కిషోర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

-నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం బిల్లుల విడుదల
-రాజకీయాలకు అతీతంగా అర్హులకే ఇళ్ల మంజూరు
-రాజుపేట, గట్టు సింగారంలో గృహ ప్రవేశాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి



ప్రజాపక్షం/కూసుమంచి: రాష్ట్రంలోని ప్రతి అర్హులైన పేద కుటుంబాలనికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కూసుమంచి మండలంలోని రాజుపేట, గట్టు సింగారం గ్రామాల్లో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో మంత్రి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. కేవలం ఇళ్ల మంజూరుతో బాధ్యత ముగిసిపోదని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తున్నామని చెప్పారు. రాజుపేట గ్రామంలో వనాపురం సుభిత, దాసరి భద్రయ్య, కోట వీరారెడ్డి, సంద్ర ఎల్లమ్మ, గట్టు సింగారం గ్రామంలో గంటి దుర్గా, గుడిపల్లి వెంకట నరసమ్మ, దివ్వెల రమేష్, గుడిపల్లి జ్యోతి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాజుపేట గ్రామంలో మంజూరైన ఇళ్లలో నాలుగు పూర్తికాగా, మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. గట్టు సింగారం గ్రామంలో 19 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 10 ఇళ్లు పూర్తై గృహప్రవేశాలు నిర్వహించినట్లు తెలిపారు.



ప్రతి పేద కుటుంబానికి గౌరవ ప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ లక్ష్యంతోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ప్రక్రియను ప్రారంభించామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మరో రెండు వేల మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా ఇందిరమ్మ ఇల్లు అందే వరకు దశల వారీగా ఈకార్యక్రమాన్ని కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. నూతన గృహాల్లో ప్రవేశించిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో, ఆత్మ గౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన సుడా ఛైర్మన్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఖమ్మం నగర కమిషనర్ అభిషేక్ అగస్త్యను కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే అంశంపై పరస్పరం చర్చించారు. నగర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.

## ఎస్ఐఆర్‌ను పరిశీలించిన కమిషనర్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ వెరిఫికేషన్‌ను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో బిఎల్‌వోలు, ఏఈఆర్‌వో, సూపర్‌వైజర్లతో కమిషనర్ మాట్లాడారు. పనుల పురోగతి, వివరాల ఖచ్చితత్వం, నమోదు ప్రక్రియను కమిషనర్ పరిశీలించారు. లిస్టులో ఉన్న వివరాలను పరిశీలించి మ్యాపింగ్ లోపాలు, నివాస వివరాలు, కుటుంబ వివరాలు, ఇతర వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో ఎలా పరిశీలిస్తున్నారో అనేది పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఏదైనా సందేహం ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి స్పష్టత తీసుకోవాలని సూచించారు. అర్హత గల ప్రతి ఓటరు పేరు సరైన వివరాలతో ఓటరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించడం, మ్యాపింగ్ లోపాలను గుర్తించడం, నమోదు చేసిన సమాచారాన్ని ధృవీకరించడం ద్వారా మాత్రమే ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధమవుతుందని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కవిరాజ్ నగర్‌లో ఆత్మీయ సమ్మేళనం

-మాజీ కార్పొరేటర్ దంపతులకు ఘన సన్మానం



ప్రజాపక్షం/ఖమ్మం : కవిరాజ్ నగర్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కవిరాజ్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నూతలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. రెండేళ్ల క్రితం కురిసిన అకాల వర్షాల కారణంగా కవిరాజ్ నగర్‌లో నివసిస్తున్న ప్రజలు తీవ్రంగా నష్టపోయిన విషయమై ఆత్మీయ సమ్మేళనంలో చర్చించారు. మరోసారి అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా వరద కాలువల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ రమాదేవి సతీష్ మాట్లాడుతూ వరద కాలువలు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకునేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కవిరాజ్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కవిరాజ్ నగర్‌కు సంబంధించి ఎవరికి ఏ అవసరం వచ్చిన తనకు ఫోన్ చేయవచ్చునని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం మాజీ కార్పొరేటర్ రమాదేవి ఆమె భర్త సతీష్ దంపతులను కవిరాజ్ నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మురళీ, కీసర పద్మజారెడ్డి, ఫరీద్‌ఖాద్రి, చిరంజీవి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఘన వ్యర్థాల నిర్వహణపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సోమవారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో ఎస్‌డబ్ల్యూఎం రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి. రవీందర్, అసిస్టెంట్ కమిషనర్ జే. అనిల్‌కుమార్ పాల్గొని ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూఎం రూల్స్ ప్రకారం చెత్తను నాలుగు విభాగాలుగా వేరుచేసి సేకరించి ప్రాసెసింగ్‌కు పంపాలని సూచించారు. బల్క్ వేస్ట్ జనరేటర్లను గుర్తించి వారి వద్దే వ్యర్థాల ప్రాసెసింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ డంపింగ్, ఓపెన్ లిటరింగ్, వ్యర్థాల దహనం, వ్యర్థాల కలుషితం వంటి చర్యలను పూర్తిగా నివారించాలన్నారు. సెగ్రిగేటెడ్ వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌డబ్ల్యూఎం రూల్స్, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించి సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక మిస్టింగ్ బస్‌స్టాప్‌ల ఏర్పాటు

-ప్రయాణికులకు వేడిమి నుంచి ఉపశమనం





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగర ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, ఎన్నెస్పి కెనాల్ వాక్‌వే వద్ద, సర్దార్ పటేల్ స్టేడియం సమీపంలో ఆధునిక మిస్టింగ్ బస్‌స్టాప్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మిస్టింగ్ బస్‌స్టాప్‌లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మిస్టింగ్ వ్యవస్థ ద్వారా సూక్ష్మ నీటి బిందువులు విడుదలై పరిసర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. దీనితో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు వేసవి తీవ్ర ఎండల నుంచి ఉపశమనం పొందగలుగుతారు. ఈ బస్‌స్టాప్‌లను పర్యావరణ హితంగా రూపొందిస్తూ ఆకర్షణీయమైన డిజైన్‌తో పాటు పచ్చదనాన్ని పెంపొందించేవిధంగా మొక్కలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా నగర సౌందర్యాన్ని పెంచడమే కాకుండా ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ప్రజాపక్షం/ ఖమ్మం : సామాన్యుల గృహ అవసరాల కోసం వినియోగించే గ్యాస్ సిలెండర్‌పై రూ. 29లు పెంచడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే పెం చిన ధరను తగ్గించాలని సిపి ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కొద్ది రోజుల క్రితమే రూ. 60లు పెంచిన కేంద్రం ఇప్పుడు రూ. 29లు పెంచి ప్రజలపై పెను భారం మోపిందన్నారు. సోమవారం గ్యాస్ ధర పెంపుపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ప్రజలను నమ్మించిన బిజెపి ఎన్నికలు ముగిసిన వెంటనే నాలుగు సార్లు పెట్రో ధరలను పెంచిందని, గ్యాస్‌పై రూ. 89లు పెంచిందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేసి కార్పొరేట్లకు బిజెపి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణి



**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ పాల్వంచ 47వ, డివిజన్ కార్పోరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు అన్నారు. డివిజన్‌లో ఇందిరమ్మ చీరలను సోమవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ అర్హత కలిగిన కుటుంబానికి అందేలా పాటుపడతానని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు సహకారంతో డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొందామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లపుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ నరేష్, ఆర్‌పిలు, స్వయం సహాయక గ్రూపు సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన చట్టాన్ని అమలు పరచాలి




**ప్రజాపక్షం/పాల్వంచ :** నవ కర్మాగారంలో పలు విభాగాల్లో 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నప్పటికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, గ్రాట్యుటీ, ప్రమాధ భీమా వంటి హక్కులను కల్పించడంలో యాజమాన్యం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదని సిఐటియు నాయకులు ఆరోపించారు. సిఐటియు నవభారత్ కార్మిక యూనియన్ ఆద్వర్యంలో కర్మాగారం ప్రధాన గేట్ ఎదుట కాంట్రాక్టు కార్మికుల భారీ ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే. రమేష్, సీనియర్ నాయకులు ఎంవీ అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి కుమార్, సిపిఎం పట్టణ కార్యదర్శి తులసీరామ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే. సత్య, వి. సత్యవాణి, వింజా రాములు, కార్మిక యూనియన్ నాయకులు గోపాల్, సుధీర్, సిరేష్, యాకోబు, కవిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు నాయకుడు నాగేశ్వరరావు మృతి



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు స్థానికులు సుపరిచితులు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అకాల మరణం పట్ల చింతిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మి కుమారి, సిపిఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కూనవరం మూడవ వార్డు మెంబర్ లోకేష్, పాయం శీను, గుడిశాల వీరన్న, బొగ్గు ముఠా కార్యదర్శి యాకూబ్, ట్రెజర్ లింగస్వామి, ఆటో యూనియన్ నాయకులు సిరిగద్దె సతీష్, యాకయ్య కనతాల కోటయ్య తదితరులు హాజరై పూలమాలవేసి నాగేశ్వరరావు అమరహే అంటూ నినాదాలు చేశారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచి నిజాయితీ కల వ్యక్తి అని, అతి చిన్న వయసులో వారు మరణించడం బాధాకరమని, ఓ వామపక్ష కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, అందరితో కలిసి మెలిసి నవ్వుతూ మాట్లాడేవాడని వారి మరణం దురదృష్టకరమన్నారు. వారు ఎక్కడున్నారు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** గ్రామాల్లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ కోరారు. మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ గుగులోతు సుమలత ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ప్రజలు తాగునీటి సదుపాయం కల్పించాలని, వర్షం పడితే అక్కడక్కడ నీరు నిలుస్తుందని అన్నారు. వర్షాకాలం వస్తుండటంతో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు బ్లీచింగ్ చల్లించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఈసందర్భంగా పల్లి భాగ్యశ్రీ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొంగి శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి ధర్మసోత్ రవి, జిసిఓ జర్పుల రమేష్, ఏఈఓ అశోక్, ఏఎన్ఎం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె సందడి..!

**-గోదావరి, చెరువుల్లో చేపల వేటలో జాలరులు**
**-చేపల విక్రయాలతో మార్కెట్లు కిటకిట**
**-మృగశిర కార్తె ప్రత్యేకతలు**



**ప్రజాపక్షం/పినపాక:** రోళ్లు పడిలే రోహిణి కార్తె పూర్తయ్యాక తొలకరి చినుకులు మోసుకొచ్చే మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. మృగశిర పలకరింపుతో పుడమి తల్లి పులకిస్తుంది. అప్పటి వరకు గ్రీష్మ తాపంతో వేడెక్కిన భూమి కొంత చల్లబడుతుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగింది. ఆరోగ్యకరమైన వర్షాకాలానికి ఆహ్వానం పలికేదే మృగశిర కార్తె, మృగశిర కార్తె ప్రారంభం కావడంతో వినియోగదారులతో పినపాక మండల వ్యాప్తంగా సోమవారం గ్రామాలల్లో సందడి కనిపించింది. కార్తె ప్రారంభం రోజు చేపలు తినాలి అనేనానుడి ఉండటంతో కొనుగోలుదారులు ఎగబడటంతో మార్కెట్లో అమ్మకాలు ఊపు అందుకున్నాయి. అమ్మకందారులు సైతం పెరిగారు. ఉదయం నుంచే కొనుగోలు దారులు చేపల దుకాణాల వద్ద బారులు తీరారు. ఇదే అదునుగా చేసుకున్న చేపల అమ్మకందార్లు కేజీకి రూ 50 రకాన్ని బట్టి 100 రూపాయలు రేట్లు అధికం చేసి అమ్మకాలు జరపడంతో డిమాండును ఆసరాగా చేసుకొని అధిక ధరలకు అమ్మకందారులు అమ్మకాలు చేపట్టడం వల్ల కొనుగోలుదారులు అసహనం వ్యక్తం చేశారు. మృగశిర రోజున చేపలు తింటే అనారోగ్య సమస్యలు రావనేది ప్రజల నమ్మకం.



### జోరుగా చేపల విక్రయాలు...

ఈ నేపథ్యంలో చేపల వ్యాపారులు ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసి వినియోగదారులకు రకరకాల చేపలను అందుబాటులో ఉంచారు. మృగశివర కార్తె సందర్భంగా చేపల కొనుగోళ్లు విపరీతంగా పెరుగుతుండగా, పినపాక మండలంలో ఉత్సాహం కనిపించింది. చేపల మార్కెట్, గ్రామీణ పల్లెల్లో రద్దీ పెరిగి విక్రయాలు భారీగా సాగడంతో వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మృగశిర కార్తెను పురస్కరించుకుని ప్రజలు ఇళ్లలో వేడుకలకు సిద్ధమవుతుండటంతో చేపల మార్కెట్లు కొనుగోలుదారులతో కళకళలాడుతూ పండుగ వాతావరణాన్ని తలపించాయి.

### మృగశిర కార్తె ప్రత్యేకత...

మృగశిర కార్తెలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి మందగిస్తుంది. ఆస్తమా వంటి శ్వాసకోస సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయి. అందుకే మృగశిర కార్తె ఆరంభం కాగానే శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచడానికి, శ్వాసకోస సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ఆహారంలో చేపలు విరివిగా తినాలని అంటారు. అయితే శాఖాహారులు మాత్రం బెల్లంలో ఇంగువ కలుపుకుని తింటారు. ఇది శరీరంలో ఉష్ణోగ్రత ప్రేరేపించి వర్షాకాలంలో సోకే వ్యాధులనను అడ్డుకుంటుందని పెద్దల విశ్వాసం.

# పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని ఇల్లందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, ఐక్య రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ముద్దా భిక్షంలు అన్నారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటి పిలుపులో భాగంగా ఎరువుల ధరలను తగ్గించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని, రైతుల పట్ల బిజేపి ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ ఉందన్నారు. దేశంలో రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతుందని, ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా రైతులకు కావలసిన సౌకర్యాలను సమకూర్చటంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. రాష్ట్రంలో జోరుగా నకిలీ విత్తనాల సరఫరా సాగుతుందని దీనిని అరికట్టి రైతాంగానికి మేలు చేయాలని సూచించారు. పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల




భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, కంగళ కల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మా, జిల్లా నాయకులు ఈసం శంకర్, గొగ్గెల వెంకటేశ్వర్లు, శ్రీరామ్, కోటయ్య, బైరు వెంకన్న, జూకంటి గాంధీ, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్రెంటిస్ మేళా విజయవంతం

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో సోమవారం నిర్వహించిన నేషనల్ అప్రెంటిస్ మేళా విజయవంతమైనట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా నిర్వహిస్తున్న నేషనల్ అప్రెంటిస్ మేళాలో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో నిర్వహించిన అప్రెంటిస్ మేళాకు హైదరాబాద్ కు చెందిన వివిఎల్ఆర్ ఫెసిలిటేటర్స్, శక్తి హార్మోన్స్, వోహిత్ టర్బో లు, విజయవాడకు చెందిన ఎల్ అండ్ టి కంపెనీ అమరావతి, వివిఎం బంజర కు చెందిన తాళ్లూరి టెక్స్టైల్స్, భద్రాచలం కు చెందిన ప్రథమ ఐటిసి, మణుగూరు కు చెందిన చాతురియ ఇంజనీరింగ్ వర్క్స్ ఏపీవై ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ కంపెనీలు హాజరు కావడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ అప్రెంటిస్ మేళాకు సుమారు సుమారు వందమంది వరకు హాజరు కావడం జరిగిందాన్నారు. హాజరైన వారిలో 34 మందిని ఆ కంపెనీలో ప్రతినిధులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన వారిని నేరుగా కంపెనీలకు హాజరు కావాలని తెలిపారు. ఈరోజు హాజరు కాలేని వారు కూడా నేరుగా ఐటిఐ కి వచ్చినట్లయితే ఆ కంపెనీలకు పంపించడం జరుగుతుందన్నారు. కావున ఐటిఐ పూర్తి చేసిన



వారు అప్రెంటిస్ కోసం ఎప్పుడైనా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఐటిఐ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు అప్రెంటిస్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వం ఐటిఐ ట్రైనింగ్ ఆఫీసర్ జి రవి, సూపరింటెండెంట్ జ్యోతిరాణి, సీనియర్ అసిస్టెంట్ సాధన, ఏటీవోలు జీవీ కృష్ణారావు, ఎం శ్రీనివాసరావు, ఏ నరసయ్య, వేణుగోపాల్ నాయుడు, డి మహేష్, కొమరం ధర్మయ్య, ఏటిసి మాస్టర్ ట్రైనర్ పూర్ణచంద్రరావు, ఐటిఐ ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

### నిరుద్యోగ సమస్యను పరిష్కరించని

# ప్రభుత్వాలకు పాలించే హక్కు లేదు..



**- ఖాళీ పోస్టుల భర్తీ, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సమస్య పరిష్కారానికి ఉద్యమిస్తాం**
**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్**

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** నిరుద్యోగ సమస్యను రూపుమాపడం చేతగాని ప్రభుత్వాలకు పాలించే హక్కు లేదని, మోసపూరిత వాగ్ధానాల చేసి యువతరం ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత పాలకులు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే ఫహీమ్ దాదా అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ అంకిత్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ప్రభుత్వాలకు అధికారాన్ని కట్టబెట్టన యువత బ్రతుకులు నట్టేట పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా ఉన్నవారికే అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నెట్టుకొస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్ట్ , అవుట్సోర్సింగ్ విధానాలను తీసుకొచ్చి ఉద్యోగ భద్రతను దూరం చేశారని మండిపడ్డారు. ఇలాంటి విధానాలు నిరుద్యోగులకు అన్యాయం చేసే విధంగా ఉన్నాయని, ప్రజా సేవల నాణ్యతను కూడా దెబ్బతీస్తున్నాయని ఫహీమ్ చెప్పారు. ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోబాన్ని ఎదుర్కొంటోందని, ఉపాధ్యాయు పోస్టులు ఖాళీగా ఉండటం, మౌళిక వసతుల కొరత, నిధుల లేని కారణంగా ప్రభుత్వ విద్య నానాటికీ బలహీన పడుతోందన్నారు. ఇదే సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో దోపిడీ చేస్తున్నాయని, ఫీజుల నియంత్రణా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అన్నిశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలని, పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి శాశ్వత నియామకాలు చేపట్టాలని టిజి పిఎస్‌సి ద్వారా వార్షిక నియామక క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువతను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే ఖయ్యూమ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రసూల్, రౌతు సురేష్, దాసరి శివ, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి గ్రామసభలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు




**-వైద్యుడి నియామకం నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు పలు సమస్యలపై ఆగ్రహం**
**-మినిట్స్ బుక్‌లో సమస్యలు నమోదు చేయకపోవడంపై ఎంపీడీవోకు ప్రశ్నల వర్షం**

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి గ్రామ పంచాయితీలో సోమవారం నిర్వహించిన గ్రామసభ ప్రజా సమస్యలకు వేదికగా మారింది. గ్రామాభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడి కొరత, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, మట్టి తోలకాల అనుమతులు, పంచాయితీ ఖర్చుల వివరాలు వంటి అంశాలపై గ్రామస్తులు అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్య పరిస్థితుల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొంటూ వెంటనే వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కు సీపీఐ నాయకులు కూడా మద్దతు ప్రకటించారు. మట్టి తోలకాల అంశంపై ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్ స్పందిస్తూ, రైతులు తమ వ్యవసాయ అవసరాల కోసం మట్టి కోరితే దరఖాస్తు చేసిన వెంటనే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. ఇతర అవసరాలకు మట్టి కావాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుసుము చెల్లించి అనుమతి పొందవచ్చన్నారు. చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు లేదా తోలకాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించాలని బీఆర్ఎస్ నాయకుడు కొండవీటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. రాజకీయ సిఫారసులు, జోక్యాలకు తావులేకుండా నిజంగా ఇల్లు లేని ప్రతి అర్హత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామ పంచాయితీ నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత జరిఇన ఖర్చుల వివరాలను వెల్లడించాలని గ్రామస్తులు ప్రశ్నించగా, ప్రస్తుతం ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహిస్తున్నామని, జూన్



23న జరిగే తదుపరి గ్రామసభలో 60 రోజుల ప్రణాళికతో పాటు పంచాయితీ ఖర్చుల వివరాలను సమగ్రంగా ప్రవేశపెడతామని ఎంపీడీవో రామారావు తెలిపారు. అయితే గ్రామస్తులు అడిగిన ప్రశ్నలు, లేవనెత్తిన సమస్యలను గ్రామసభ మినిట్స్ బుక్‌లో నమోదు చేయకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. దీనిపై గ్రామస్తులు ఎంపీడీవో రామారావును ప్రశ్నించగా, సెక్రటరీ తర్వాత నమోదు చేస్తారు అనే సమాధానం ఇవ్వడం సభలో చర్చనీయాంశమైంది. ప్రజల సమస్యలు అధికారిక రికార్డుల్లో నమోదు కాకపోతే వాటి పరిష్కారం ఎలా సాధ్యమవుతుందని గ్రామస్తులు నిలదీశారు. ప్రజలతో సమన్వయం పెంచుకుని గ్రామ సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని కొండవీటి చంద్రశేఖర్ సూచించారు. గ్రామసభలో సర్పంచ్ కొరస చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, ఎంపీడీవో రామారావు, తహసీల్ధార్ భాగ్యలక్ష్మి , మిషన్ భగీరథ ఏఈ వరప్రసాద్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్, హౌసింగ్, వ్యవసాయ, విద్యుత్, అటవీశాఖ అధికారులతో పాటు వార్డు సభ్యులు, గ్రామ నాయకులు బత్తుల అంజి, ఎండీ జహీరుద్దీన్, నరాటి రమేష్, అనుముల సాయి, అయ్యప్ప, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/పాల్వంచ :** భవిష్యత్ తరాలు బాగుండాలంటే పర్యావరణ పరిరక్షణకై ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషల్ సైన్సెస్‌డీన్ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి బి. సుధాకర్ రెడ్డి అన్నారు. పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ పద్మ ఆధ్వర్యంలో కళాశాలలో హరితాహారం నిర్వహించారు. ఈ సంధర్భంగా సుధాకర్‌రెడ్డితో సహా అద్యాపకులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పులు,పెరుగుతున్న కాలుష్య తదితర సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే మొక్కల పెంపకం, హరితాహారం కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందిచడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ఐసిఎస్ఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా గిరిజన విద్యార్థుల హిందీ భాషా నైపుణ్యాలపై చర్చించారు. జాతీయ స్థాయిలో ఉన్నత విద్య ఉపాది అవకా



శాలు, పోటీ పరీక్షలలో విజయానికి హిందీ భాషా నైపుణ్యం ఎంతో ముఖ్యమన్నారు. గిరిజన విద్యార్థులు హిందీతో పాటుఇతర భాషల్లోనూ ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ టి. అరుణ కుమారి, వైస్ ప్రిన్సిపాల్ జే. మాధవి, అద్యాపకులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన



**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలంలో విస్తృతంగా పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్ తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## అభివృద్ధి చేయాలని సర్పంచ్‌కు వినతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** భాగ్యనగర్ తండా గ్రామ అభివృద్ధి కోసం యువ నాయకుడు గుగులోత్ హారు నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు సర్పంచ్‌కు కలిసి వినతి పత్రం అందజేశారు. డీబీ సెంటర్‌లో చిల్డ్రన్స్ పార్క్, బొడ్రాస్ కుంట ఆలయం వద్ద ఓపెన్ జిమ్, గ్రామ యువతకు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్సయలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్కులాల్, వార్డు సభ్యులు గుగులోత్ నగేష్, కిషన్, గ్రామ పెద్దలు మంగిలాల్, రాంజీ, కౌల్య, గలక, సిబ్బంది రాందాస్ తదితరులు పాల్గొన్నారు.


## సూపర్‌వైజర్ నాగమణికి ఘన వీడ్కోలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** దమ్మపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జగన్నాథపురం సెక్టార్‌లో గత ఏడు సంవత్సరాలుగా గ్రేడ్ 2 సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్ నాగమణి బదిలీపై ఇతర ఐసీడీఎస్ ప్రాజెక్టుకు వెళ్లనున్న నేపథ్యంలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. జగన్నాథపురం సెక్టార్ పరిధిలోని 26 మంది అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు, సహాయకులు పాత సింగారం అంగన్‌వాడీ కేంద్రంలో సమావేశమైన నాగమణిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు కార్యకర్తలు ప్రశంసించారు. గత ఏడేళ్లుగా సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వమణ, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు, సిబ్బంది సమస్యల పరిష్కారంలో నాగమణి విశేష కృషి చేశారని వారు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తతో సమానంగా వ్యవహరిస్తూ, కుటుంబ సభ్యురాలిగా కలిసి పని చేశారని కొనియాడారు. ఈసందర్భంగా నాగమణి మాట్లాడుతూ జగన్నాథపురం సెక్టార్‌లో పని చేసిన కాలం తన జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోతుందని అన్నారు. సహచరుల ప్రేమాభిమానాలు, సహకారం వల్లే తన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించగలిగానని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల కోసం ఇదే నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు.

## చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్‌కు మాజీ సర్పంచ్ కుంజా నాగమణి వినతి**



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో నాటిన చెట్లను కొందరు వ్యక్తులు నరికివేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని ఆరోపిస్తూ, సంబంధిత వ్యక్తులు, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ముత్యాలంపాడు గ్రామ మాజీ సర్పంచ్ కుంజా నాగమణి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో ఆమె పేర్కొన్న వివరాల ప్రకారం తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ నిధులతో గ్రామంలోని రహదారి ఇరువైపులా హరితహారం మొక్కలు నాటించామని తెలిపారు. ప్రస్తుతం అవి పెద్ద చెట్లుగా గ్రామ ప్రజలకు, పశువులకు నీడనిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు చెక్కు, వేప, కానుగ వంటి విలువైన చెట్లను ఉద్దేశపూర్వకంగా నరికివేశారని ఆరోపించారు. చెట్ల నరికివేతను అడ్డుకునేందుకు ప్రయత్నించగా తనపై దుర్భాషలాడటంతో పాటు దాడికి కూడా పాల్పడ్డారని తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యాలయానికి సమీపంలోనే ఘటన జరిగినా చెట్లను రక్షించేందుకు స్థానిక అధికారులు స్పందించలేదని ఆరోపించారు. ప్రస్తుత ఆస్తిని ధ్వంసం చేయడమే కాకుండా పర్యావరణానికి నష్టం కలిగిస్తున్న చెట్ల నరికివేత ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్‌ను కోరారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఆదాయానికి గండి..!




**ప్రజాపక్షం/ఖమ్మం:** వైరా మున్సిపాలిటీ భారీ దాయాం కోల్పోతుంది. ఏ మున్సిపాలిటీ అయినా అభివృద్ధి పథంలో ముందుండాలి. ఆదాయం పెరగాలి అని బాధ్యత గల అధికారులు ఆలోచిస్తారు. కాని ఎలాంటి సంబంధం లేకుండా కొద్ది రోజుల వ్యవధిలోనే ఓ అధికారి తన వక్రబుద్దిని ప్రదర్శించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీలో వనరులు రాబట్టుకోవడం ఆదాయం పెంచడంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గ సభ్యులతో చర్చించి దానికి అనుగుణంగా చేసే ప్రతి పనిని వివరించాల్సి ఉంటుంది. ఆదాయం ఎలా పెరుగుతుంది, ఎలా తగ్గుతుంది అనే దానిపై సంబంధిత అధికారి చర్చించాలి. కాని వైరా మున్సిపాలిటీకి ఇంచార్జ్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అప్పటి మధిర కమీషనర్ ఇప్పటి నాగోల్ కమీషనర్ సంపత్ మరికొందరు అధికారులతో కలిసి మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండి కొట్టారు. ఒక భవనం అనుమతి కోసం గత సంవత్సర కాలం నుండి ఫైల్ అనుమతులు ఇవ్వకుండా నడుస్తూనే ఉంది. కాని ఇంచార్జ్ కమీషనర్‌గా ఉన్న సంపత్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ కాంప్లెక్స్ నిర్మాణానికి

**-రూ.20లక్షల చలానాను రూ.11లక్షలకు సరిచేసిన వైనం**
**-భవన డాక్యుమెంట్లు సక్రమమేనా..!**

సుమారు రూ.20లక్షలు చలానా కట్టవలసి ఉంటే కేవలం రూ.11లక్షలు కట్టించినట్లు తెలుస్తుంది. గతంలో అదే భావన అనుమతుల కోసం ఖమ్మంకి చెందిన ఓ లైసెన్స్ ఇంజనీర్ తప్పుడు ధృవీకరణ పత్రాలతో మున్సిపాలిటీకి అప్లై చేస్తే దానిని తాత్కాలికంగా ఆపివేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. తర్వాత మరల ఏం జరిగిందో కాని చక చక అనుమతులు మంజూరు చేశారు. సుమారు రూ.20లక్షలు చలానా భావనాలకు కట్టవలసి ఉంటే, రూ.11లక్షలు చలానా కట్టించి అనుమతులు మంజూరు చేయడంతో పాటు మార్ట్ గేజ్ కూడా చేయడం అన్ని రోజుల్లోనే పని జరిగింది. వైరా మున్సిపాలిటీలో సంపత్ ఇంచార్జ్‌గా ఉన్న సమయంలోనే పెద్ద ఎత్తున మున్సిపాలిటీ ఆదాయం కోల్పోవాల్సి వచ్చిందంటే ఆ అధికారి పనితీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. ఏ ప్రభుత్వ అధికారి అయినా మున్సిపాఇటీ ఆదాయాన్ని పెంచడానికి చూస్తారే తప్ప కాని తగిచడానికి ఎవరో చూడరు. ఇక్కడ సుమారు రూ.9లక్షల ఆదాయాన్ని మున్సిపాలిటీకి తగ్గించారంటే ఏ విధంగా తగ్గించారో, ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలి. జిల్లా కలెక్టర్, సిడిఎంఎ అధికారులు వైరా మున్సిపాలిటీలో భవన నిర్మాణంలో జరిగిన అవినీతిపై ఒక్కసారి విచారణ చేపడితే వాస్తవాలు బయటకు వస్తాయి. వైరా మున్సిపాలిటీ ఇప్పటికే పెద్ద ఎత్తున ఆదాయాన్ని కోల్పోతుంది. భవన నిర్మాణాలు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టడంతో పాటు తప్పుడు డాక్యుమెంట్లతో అనుమతులు మంజూరు చేశారనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. వీటిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

# పోడు భూముల వివాదం

**-అటవీ శాఖ అధికారులకు, గిరిజనులకు మధ్య ఘర్షణ**
**-ఇద్దరిని అదుపులోకి తీసుకోవడంతో ఆందోళన**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలంలోని కాకర్లపల్లి బీట్ పరిధిలో తామరచెరువు సమీప అటవీ ప్రాంతంలో పోడు భూముల వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. అటవీ శాఖ అధికారులు, పోడు సాగు చేస్తున్న గిరిజనుల మధ్య సోమవారం వాగ్వాదం, తోపులాట చోటుచేసుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికుల వివరాల ప్రకారం... తామరచెరువు సమీపంలోని కంపార్ట్మెంట్ నంబర్157 పరిధిలో సుమారు 10.5 హెక్టార్ల భూమిపై వివాదం కొనసాగుతోంది. ఈ భూమి అటవీ శాఖకు చెందిన ప్రభుత్వ భూమి అని అధికారులు చెబుతుండగా, తాము ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్న పోడు భూములేనని గిరిజనులు వాదిస్తున్నారు. అటవీ భూముల్లోకి ప్రవేశాన్ని నిరోధించేందుకు ఇటీవల అధికారులు ట్రెంచ్ తవ్వించారు. అయితే గిరిజనులు ఆ ట్రెంచ్‌ను పూడ్చివేసి భూముల్లోకి ప్రవేశించి పోడు సాగు పనులు చేపట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సాగు పనులను అడ్డుకునేందుకు అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకోగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోడు సాగు చేస్తున్న ఇద్దరు గిరిజనులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకుని జీపులో తరలించేందుకు ప్రయత్నించారు. దీనికి నిరసనగా గిరిజన మహిళలు జీపుకు అడ్డంగా నిలబడి ఆందోళన చేపట్టారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. వివాదాస్పద భూముల విషయంలో చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని అటవీ శాఖ అధికారులు తెలిపారు. కాగా, పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజనులు డిమాండ్ చేశారు.

# పోడు సాగుదారుల హక్కులను కాలరాస్తున్న అటవీ అధికారులు

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పోడు సాగుదారుల హక్కులను కాలరాస్తున్న అటవీ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు. సోమవారం మండల పరిదిలోని కాకర్లపల్లి బీట్ గుడిపాడు శివారులో పేద గిరిజనుల వ్యవసాయ పనులకు అటవీ అధికారులు అడ్డుకోవటాన్ని సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, అఖిల భారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి లు ఖండించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చే క్రమంలో ఈ భూములన్నింటికీ సర్వే నిర్వహించారన్నారు. ఇందులో 60 ఎకరాలకు పట్టాలు కూడా వచ్చాయని, సాంకేతిక కారణాలతో 25 ఎకరాలకు పట్టాలు రాలేదని పేర్కొన్నారు. పట్టాలు లేవనే నెపంతో అటవీ అధికారులు నిత్యం దాడులు నిర్వహించి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని ఆయన విమర్శించారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే రణరంగాన్ని తలపించే విధంగా ఘర్షణ వాతావరణంలో సృష్టించటం చట్ట వ్యతిరేకం అన్నారు. పెద్ద సంఖ్యలో అటవీ అధికారులు పోడు సాగుదారులపై దాడి చేయడం, ఇరువర్గాలకు గాయాలయ్యే విధంగా అటవీ అధికారులు వ్యవహరించడం దారుణమన్నారు. అదుపులోకి తీసుకున్న పేద గిరిజనులను విడుదల చేయాలని కోరారు. ఆనాడు సాగు చేసుకునే ప్రతి గిరిజనుడికి పట్టా ఇచ్చారన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రెండు బిట్లుగా సర్వే చేసిన భూములకు సాంకేతిక కారణాలతో పట్టాలు రాకపోవడం అధికారుల తప్పిదమేనన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా గుడిపాడు గిరిజనులపై అటవీ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత రెండు దశాబ్దాలకు ముందు నుంచే గుడిపాడు గిరిజనలు ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా కందకాలు తవ్వడాన్ని అడ్డుకున్న గిరిజన మహిళలపై దాడి చేయడాన్ని పౌర హక్కుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. నిత్యం పేద గిరిజనులపై కేసులు మోపుతూ వారిని మానసికంగా ,ఆర్థికంగా వేధించడం తగదన్నారు.ఈ సమావేశం లో మండల నాయకులు ఆదాం, నారాయణ, సురేష్, దుర్గ, చెల్లమ్మ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# రక్షణ చట్టం అమలు చారిత్రాత్మకం




**ప్రజాపక్షం/ ఖమ్మం :** న్యాయవాదుల భద్రత, వృత్తి, గౌరవ పరిరక్షణకు కీలకమైన న్యాయవాద రక్షణ చట్టాన్ని అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం జిల్లా న్యాయస్థానంలో సంబురాలు నిర్వహించారు. న్యాయవాదుల చిరకాల వాంఛయైన చట్టం అమల్లోకి రావడం న్యాయ వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్ తెలిపారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను ఈ చట్టం అరికడుతుందన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, న్యాయవాదులు కర్లపూడి శ్రీనివాసరావు, బత్తుల బసవపున్నయ్య, మలీదు నాగేశ్వరరావు, రావూరి నర్సింహారావు, హేమంత్‌కుమార్, ఇమ్మడి లక్ష్మి నారాయణ, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** ప్రజలకు అండగా పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల పరిధిలోని పలు శాఖల అధికారులు గ్రామసభల్లో వివరించారు. విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయ, మిషన్ భగీరథ, ఇరిగేషన్ ఉద్యానవన శాఖ, మత్స్యకారులు తదితర రంగాలలో పలు శాఖలలో ప్రజలకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పలు శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామసభల్లో ప్రజలకు వివరించారు. మండల పరిధిలోని పెద్ద కోరుకొండి లో వ్యవసాయ శాఖ అధికారులు రూప, చెన్నూరులో ఎంపీ ఓ సురేష్ బాబు, కాశీమళ్ల శివాని, రఘునాథ బంజర్ లో ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపాలిటీ పరిధిలోని చైర్మన్ మోహన్ నాయక్ లు పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# చేపలకు పెరిగిన గిరాకీ



**ప్రజాపక్షం/కల్లూరు:** మృగశిర కార్తె సందర్భంగా కల్లూరు లో చేపలకు గిరాకీ పెరిగింది. చేపలలోని శీలావతి, పులస, బొచ్చ, బంగారు తీగ, గ్యాస్ కట్టు, కొర్ర మీను, పలు రకాల చేపలకు ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు గిరాకీ నడిచింది. మృగశిర కార్తె సందర్భంగా ఎంత రేటు అయినా కొని తినాలని ఉండడంతో ప్రతి ఒక్కరూ ఒకేసారి మార్కెట్‌కు రావడంతో చేపల మార్కెట్ తిరుణాల వలె మారింది మండల పరిధిలోని పెద్ద కోరుకొండి, కల్లూరు, మార్కెట్ ల వద్ద మార్కెట్లో రద్దీగా మారింది. ఇదే అదునుగా భావించి కేజీ రూ. 250 నుంచి 500 వరకు అమ్మారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేసుకుని వెళ్లారు. కల్లూరు పెద్ద మార్కెట్ కావడంతో ఇతర మండలాల నుంచి వచ్చి కొనుగోలు చేసుకుని వెళ్లారు చేపల సొసైటీ వారితో పాటు వ్యాపారస్తులు అధిక ధరలకు అమ్మేసుకొని ఉదయం నుంచి సాయంత్రం వరకు మొత్తం 10 టన్నుల వరకు వ్యాపారం చేసినట్లు వ్యాపారస్తులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా మృగశిర కార్తెలు వ్యాపారం జరుగుతున్నట్లు మత్స్యకారులు తెలుపుతున్నారు.

# వివోఏలు సమ్మె విరమణ



**ప్రజాపక్షం/కల్లూరు:** తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం వివోఏలు సమ్మె సోమవారంతో విరమించి విధుల్లో చేరినట్లు సంఘం అధ్యక్షురాలు వేము నాగమణి, కార్యదర్శి నీలవేణి లు సంఘ నాయకులు సోమవారం కార్యాలయంలో సమ్మె విరమణ విధుల్లో చేరినట్లు వినతిపత్రం ఐకెపి ఎపిఎం అశోక రాణి కి అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వంతో ప్రభుత్వం చర్చలు జరిపి సానుకూలంగా ప్రభుత్వం స్పందించడంతో తాత్కాలికంగా సమ్మెను విరమిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యక్షంగా పరోక్షంగా సంఘీభావం తెలిపి సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారము ప్రభుత్వం స్పందించనిచో మరో కొద్ది రోజుల్లో దశల వారి ఆందోళనలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళావతి అరుణ వెంకట్ రావమ్మ ప్రశాంతి మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# టిజి టి-20 సహేంద్ర మల్లు ఎంపిక



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిజి టి 20 టోర్నమెంట్‌కు మల్లు సహేంద్ర విక్రమాదిత్య ఎంపికయ్యారు. ఎనిమిది ప్రధాన టీములు ఢీకొనే ఈ టోర్నమెంటులో సహేంద్రను ఖమ్మం జట్టు 75వేలకు వేలంలో దక్కించుకుంది. సహేంద్ర విక్రమాదిత్య రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తనయుడు. ఆది నుంచి క్రికెట్‌పై అత్యంత మక్కువ గల సహేంద్ర విక్రమాదిత్య ఈ టోర్నమెంటులో అత్యంత ప్రతిభ చూపాలని ఖమ్మం జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాలని ఆయన అభిమానులు కోరుతున్నారు.

# అవసరాలకనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలు

**-కూసుమంచిలో రూ 35లక్షలతో నిర్మించిన ఈఆర్‌వో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/కూసుమంచి:** ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో రూ 35లక్షల వ్యయంతో నిర్మించిన విద్యుత్ రెవెన్యూ కార్యాలయ(ఈఆర్‌వో)భవనాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, గృహ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. నూతన ఈఆర్‌వో కార్యాలయం ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, బిల్డింగ్, ఫిర్యాదుల పరిష్కారం, కనెక్షన్లకు సంబంధించిన సేవలు మరింత వేగంగా అందుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా విద్యుత్ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసచారి, జిల్లా అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం

**-రాజుపేటలో ఘనంగా ముగింపు గ్రామసభ**

**-అభివృద్ధి పనులపై సమీక్ష, వర్షాకాల జాగ్రత్తలపై అవగాహన**



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో గత 99 రోజులుగా నిర్వహించిన ప్రతిష్టాత్మక ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల ముగింపు గ్రామసభ సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ భానోత్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు స్పెషల్ ఆఫీసర్(ఏపీఎం)శ్రీనివాస్ అధ్యక్షతన వహించారు. గ్రామ అధికారులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ద్వారా గ్రామంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, పచ్చదనం, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో విశేష పురోగతి సాధించినట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యాయని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ భానోత్ మహేష్ మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రను పాటించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యకర్మాలను ప్రతి కుటుంబానికి చేరవేసే దిశగా గ్రామ పంచాయితీ కృషి చేస్తోందని తెలిపారు.

# బ్యాంకు ముందు గిరిజన రైతుల ఆందోళన

**ప్రజాపక్షం/ఏన్కూరు:** ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ తమకు వర్తింపజేయకపోగా, వడ్డీ భారం పెంచి బ్యాంక్ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిస్తూ గిరిజన రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. మండల పరిధిలోని మూలపోచారం, రాంనగర్ తండా, నెమలిపురి, రంగాపురం గ్రామాలకు చెందిన భారీ సంఖ్యలో గిరిజన రైతులు తిమ్మారావుపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తిమ్మారావుపేట సెంటర్ నుంచి బ్యాంకు వరకు ర్యాలీగా బయలుదేరి ప్రదర్శన నిర్వహించారు. గతంలో పోడు భూమి హక్కు పత్రాల ఆధారంగా తీసుకున్న రూ 25,000 రుణం వడ్డీతో కలిపి రూ లక్షకు పైగా పెరిగింది. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ ఈ రైతులకు వర్తించలేదు. దీనికి తోడు బ్యాంకు అధికారులు రుణం చెల్లించాలంటూ రైతులపై తీవ్ర ఒత్తిడి తేవడంతో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి , సీపీఎం వైరా డివిజన కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజన రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ సమస్యపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయి, గిరిజనులను విస్మరించడం సరికాదని ఆయన హెచ్చరించారు. సమస్య పరిష్కారం కాకపోతే దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం రైతులు బ్యాంకు మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన మేనేజర్, రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ బాలాజీ, సీపీఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు, నాయకులు ఏర్పుల రాములు, భూక్యా లక్ష్మ , ఇటికాల లెనిన్, రైతు సంఘం నాయకులు నండూరి శ్రీనివాసరావు, గుడ్ల వెంకటేశ్వర్లు, కొంగర సుధాకర్, మాడపాటి మల్లికార్జునరావు, వలపాల నరసింహారావు, పోడు రైతులు బోడ రఘు, కోరం రాంమూర్తి, చీమల రాములమ్మ, ఇరప్ప భారతమ్మ, లాకావత్ రామీ, గుగుల్ హోలీ, రంగమ్మ, సమత, అచ్చమ్మ, గురవమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు

**ప్రజాపక్షం/కొణిజర్ల :** కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కొణిజర్ల ఎస్సై జి సూరజ్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిదిలోని అమ్మపాలెంలో పొట్లపల్లి వెంకన్న తండ్రి సైదులు అదే గ్రామానికి చెందిన కోసూరి నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆదివారం రాత్రి సుమారు గం 930 నిమిషాలకు భోజనం చేస్తుండగా అదేగ్రామానికి చెందిన దారగాని వెంకటేశ్వర్లు, దారగాని సురేష్, దారగాని సీతారాములు, దారగాని లాల్‌సైదులు మరికొందరితో కలిసి వెంకన్నను చంపాలనే ఉద్దేశ్యంతో కత్తులు, రాళ్లు, కర్రలతో కాపుకాసి చూస్తుండగా ఎంతసేపు చూసినా బయటకు రాకపోవడంతో బయట ఉన్న వెంకన్న కారును పగలగొడుతుండటంతో బయటకు వచ్చిన ఫిర్యాదుదారుడుపై కత్తితో నరకగా కుడిచేతి మణికట్టువద్ద బలమైన గాయమైందని తెలిపారు. బరిస కర్రతో కొట్టగా ఎడమచేతికి గాయమైందని అన్నారు. అక్కడున్న వారు వారిని విడదీయడంతో వెంకన్న ఖమ్మంలోని భవాని ఆసుపత్రిలో చికిత్స ఏయించుకొని సోమవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాదితుడి ఫిర్యాదుమేరకు కొణిజర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ పంచాయతీకి కారణం దారాగాని శ్రీను, దారగాని వెంకటేశ్వర్లు కు సంబందించిన ఇంటిస్థలం పంచాయతీలో వెంకన్న దారగాని శ్రీనుకు మద్దతు ఇస్తున్నట్లు భావించి దాడిచేసినట్లు ఎస్సై తెలిపారు.

# న్యాయం చేయండి సారూ..!

**- ఎమ్మెల్యేని వేడుకున్న ఎస్ఆర్టీ బాధితులు**



**ప్రజాపక్షం/చుంచుపల్లి :** న్యాయం చేయండి సారూ.. అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావును ఎస్ఆర్టీ బాధితులు వేడుకున్నారు. ఏఐటీయుసీ కేంద్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొంనేందుకు సోమవారం ఆర్‌సిఓఏ క్లబ్‌కు విచ్చేసిన ఎమ్మెల్యేను ఎస్ఆర్టీ బాధితులు కలిసారు. రుద్రంపూర్ సిపిఐ సెక్రెటరీ, ఉప సర్పంచ్ తోటరాజు, సలిగంటి శ్రీనివాస్ మరియు గనిగళ్ళ వీరస్వామిల ఆధ్వర్యంలో ఎస్ఆర్టీ ఏరియా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు తమ గోడు వినిపించారు. మా ఇండ్లను కూల్చివేసి రెండున్నరేళ్లు అయిందని నేటికీ ఇందిరమ్మ ఇండ్లు కానీ, సింగరేణి వారి నుండి సిఎస్ఆర్ ఫండ్ గాని ఎలాంటి సహాయం ఇప్పటి వరకు తమకు అందలేదని తెలిపారు. వారి గోడు విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ మీరందరికి కూడా మొదటి విడతలోని ఇందిరమ్మ ఇండ్లు రావాలి కానీ కొంత ఆలస్యమైందని తెలియజేసారు. వెంటనే సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎంకి ఫోన్ చేసి మాట్లాడుతూ బాధితులలో ఎవరికైతే ఇందిరమ్మ ఇండ్లు రాలేదో వారికి కనీసం సిఎస్ఆర్ ఫండ్ కిందనైనా సహాయం అందజేయాలని కోరారు. అంతేకాకుండా ఈ విషయమై కలెక్టర్‌తో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఎస్ఆర్‌టి ఏరియా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య, బుడిబుడి రవి, ధరావత్ నాగమణి, వార్డు మెంబర్ పూదరి గట్టు, గుంజపడిగా, రాంచందర్, జోసఫ్, హరీష్, కరుణ, కంచరల దుర్గాప్రసాద్, బొజ్జం సంపత్, సమ్మక్క, సుశీల, గడీల చంద్రకళ పాల్గొన్నారు.

# గుంపెల్లగూడెంలో ప్రజా పాలన గ్రామసభ

**-వర్షాకాల జాగ్రత్తలు, స్వచ్ఛతపై అవగాహన**



**ప్రజాపక్షం/కారేపల్లి:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గుంపెల్లగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు. గ్రామసభలో వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా భూమిలో కలిపి సేంద్రియ ఎరువుగా వినియోగించాలని సూచించారు. స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త వేరు చేయడం, గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించారు. ఐకేపీ ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాల మంజూరు, రెన్యూవల్ ప్రక్రియలపై కూడా వివరించారు. అలాగే ఓటరు జాబితా సవరణ, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో విపత్తు నివారణ కమిటీని ఏర్పాటు చేసి సభ్యులకు భాధ్యతలు కేటాయించారు. ఈకాఈర్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా శంకర్, పంచాయతీ కార్యదర్శి సంతోష్, వివిధ శాఖల అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి




**ప్రజాపక్షం/కారేపల్లి:** బడి బాట కార్యక్రమంలో భాగంగా గుంపెల్లగూడెం గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడి యం విద్యతో పాటు ఉచిత యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలు, భవిత కేంద్రాల్లో చేరి ప్రత్యేక ఉపాధ్యాయుల సేవలు పొందాలని సూచించారు. అనంతరం పూర్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి, ఉప సర్పంచ్ భూక్యా శంకర్, గ్రామ కార్యదర్శి సంతోష్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ లకావత్ రాములు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో విత్తన దుకాణాల తనిఖీ

**-కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు**



**ప్రజాపక్షం/కూసుమంచి:** ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో కూసుమంచి మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను ఆత్మ పీడీ సరిత, కూసుమంచి సీఐ సంజీవ్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి రాముడు వాణి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన లైసెన్స్, విత్తన స్టాక్ రిజిస్టర్, ఇన్‌వాయిస్, బిల్ బుక్, సోర్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. విత్తనాలకు ఎటువంటి కృత్రిమ కొరత సృష్టించరాదని, రైతులకు అందుబాటులో మేలైన విత్తనాలను ఉంచాలని సూచించారు.

# సింగరేణి యాజమాన్యం ఆగడాలు ఇక సాగనివ్వం




**- సమస్యలు పరిష్కరించకుంటే ఉపేక్షించేది లేదు**
**- సెంట్రల్ కౌన్సిల్ సమావేశంలో కూనంనేని**

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కార్మిక శ్రమను అడ్డంగా దోచుకుంటున్న సింగరేణి యాజమాన్యం ఆగడాలు ఇక సాగనివ్వమని, కార్మిక సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధమే అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గౌరవ అధ్యక్షులు, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. రుద్రంపూర్‌లోని ఆర్‌సిఓఏ క్లబ్‌లో వర్కర్స్ యూనియన్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశాల చివరి రోజు ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ మనుగడకు కార్మిక శ్రమశక్తే అత్యంత ప్రధానమైందని, అలాంటి కార్మికుల శ్రమతో ఆటలాడుకోవడం సరికాదన్నారు. యాంత్రీకరణ ముసుగులో సంస్థలో కార్మికులను తగ్గించాలని చూసే కుట్రలను అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. సంస్థకు రావాల్సిన బాకీలను చెల్లించకుండా నష్టాలు వస్తున్నాయంటూ తప్పుడు మాటలు మాట్లాడటం సరికాదని, ఆ నష్టాలు ఎందుకు వస్తున్నాయో తేల్చాల్సిన పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. సంస్థ ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వాలు వినియోగించుకుంటున్నారని, స్వరాష్ట్రంలో సంస్థ ఆదాయం, ఖర్చులుల వివరాలు శ్వేతపత్రం ద్వారా వెల్లడించాలన్నారు. సంస్థ మనుగడను నాశనం చేయాలనే పాలకుల కుట్రను తిప్పికొడతామని తెలిపారు. ఇందు కోసం యాజమాన్యానికి 30 డిమాండ్ల పరిష్కారం కూడిన సమ్మె నోటీసు సోమవారం ఇచ్చామని, ఆ డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మె చేసి తీరుతామని తెలిపారు. అనంతరం వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులు చేపట్టే సమ్మె చరిత్రలో నిలిచిపోయేదిలా ఉంటుందని అన్నారు. కార్మికుల హక్కుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, పరిరక్షణ కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిర్యాల రంగయ్య, .కె సారయ్య, కందికట్ల వీరభద్రయ్య, మద్ది ఎల్లయ్య, వైవి రావు, ముస్కె సమ్మయ్య, వంగా వెంకట్, వీరస్వామితో పాటు అన్ని ఏరియాల బ్రాంచ్ కార్యదర్శులు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బిల్లు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దు



**జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**



ప్రజాపక్షం/వైరా: వైరా మండలంలోని డీలర్ షాపులను టాస్క్‌ఫోర్స్ టీమ్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు ఆథరైజ్డ్ లైసెన్స్ పొందినటువంటి డీలర్స్ ద్వారానే పత్తి విత్తనాలను కొనుగోలు చేయాలని తెలియజేశారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు బిల్ తీసుకోకుండా ఎవరూ విత్తనాలను కొనుగోలు చేయకూడదు. తప్పనిసరిగా లాట్ నెంబర్‌ను మనం తీసుకున్నటువంటి బిల్లులో ఉండేవిధంగా చూసుకోవాలని అదేవిధంగా వాతావరణ పరిస్థితులు అనుకూలతను బట్టి సరైనటువంటి రకాలను ఎంపిక చేసుకొని తెలియజేశారు. ఒకే రకమైనటువంటి విత్తనాలను ఎంపిక చేసుకోవడం కాకుండా ఇతర రకాల విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తెలియజేశారు. దీని ద్వారా రైతులు ఒకే రకమైన విత్తనం విత్తుకున్నప్పుడు సరైన దిగుబడు రాకపోతే వేరొక రకం ద్వారా పొందవచ్చని రైతులకు సూచించారు. వాతావరణ పరిస్థితులు తగ్గట్లుగా అధిక వర్షాలు లేనట్లయితే ప్రత్యామ్నాయ పంటలైనటువంటి కంది, పెసర, మినుము వంటి పరాల పంటలను ఎంపిక చేసుకొని సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి మయాన మంజుఖాన్, విస్తరణ అధికారి మేడా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత తెరచుకున్న గౌండ్లపాలెం ప్రాథమిక పాఠశాల



ప్రజాపక్షం/వైరా: గత పదేళ్లేగా మూతపడి ఉన్న వైరా మండలంలోని గౌండ్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎంపిపిఎస్) ఎట్టకేలకు పునః ప్రారంభమైంది. మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ఈ విద్యా సంవత్సరంలో పాఠశాల మళ్లీ విద్యార్థులతో కళకళలాడుతుంది. ఈ వేసవి కాలంలో ఎంఈవో ఆధ్వర్యంలో గ్రామంలో రెండుసార్లు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో లభించే విద్యా ప్రమాణాలపై వారికి అవగాహన కల్పించారు. అధికారుల కౌన్సిలింగ్‌తో మనసు మార్చుకున్న స్థానిక తల్లిదండ్రులు, తమ పిల్లలను ఈ ప్రభుత్వ పాఠశాలకే పంపేందుకు అంగీకరించారు.

**తాత్కాలికంగా ప్రైవేటు ఇన్‌స్ట్రక్టర్ ఏర్పాటు...**

ప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి విద్యా విఘాతం కలగకుండా ఉండేందుకు ఒక ప్రైవేటు ఉపాధ్యాయురాలిని ఇన్‌స్ట్రక్టర్‌గా నియమించారు. పాఠశాల పూర్తిస్థాయిలో నడిచేందుకు వీలుగా త్వరలోనే ప్రభుత్వ ఉపాధ్యాయులను కేటాయించేందుకు విద్యాశాఖ ప్రయత్నాలు చేస్తుంది. వందేమాతరం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సహకారం. ఈ మంచి ప్రయత్నానికి వందేమాతరం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కూడా తమవంతు మద్దతుగా నిలిచింది. వారి ఆర్థిక సహకారంతో ప్రస్తుత ప్రైవేటు టీచర్ సేవలను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు, పిల్లలకు నమ్మకం కలిగించేందుకు విద్యాశాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా చేస్తున్న ఈ కృషి స్థానికంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయి :కట్ల, కాపా



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలో మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ షటిల్ పోటీల విజేతలకు వైరా మున్సిపల్, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సమ్మర్ క్యాంప్ షటిల్ పోటీలు అండర్ 13, మొదటి ద్వితీయ బహుమతులు కాంపెల్లి ఆదర్శ్, మనిగ రవి, సుసియా, అండర్ 15 మొదటి, ద్వితీయ బహుమతులు మాతంగి అశ్వంత్, బొంతా భరత్‌కుమార్, అండర్ 19 మొదటి ద్వితీయ బహుమతులు తోట కాజా సాయి ధనుష్‌లు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు క్రీడలు శారీరక ధృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, నేడు పోటీ ప్రపంచంలో కేవలం విద్య పైనే అందరూ తల్లిదండ్రులు దృష్టిపెడుతున్నారని, విద్యతో పాటు క్రీడలపై కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మేమున్నాము సంస్థ సభ్యులు బోనాల వెంకటేశ్వర్లు, కొమ్మగిరి నాగరాజు, సింగు బద్రి, సాయి కమల్, మన్నె కిరణ్, రంగా కమల్, కురమాల సత్యనారాయణ, దోకుపర్తి మోహన కృష్ణ, ఉమ్మడి కమ్మం జిల్లా షటిల్ గ్రేట్ వన్ ఎంపైర్ మల్లికార్జునరావు, ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ కోచ్ షేక్ అంజాద్‌పాషా పాల్గొన్నారు.

# లక్ష్మినారాయణకు పలువురి పరామర్శ



ప్రజాపక్షం/ ఖమ్మం : ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ తీవ్ర అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మి నారాయణను సిపిఐ, ఏఐటియుసి నేతలు పరామర్శించారు. పరామర్శించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారగాని ప్రవీణ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# కొత్తలంకపల్లి వద్ద బస్సు ప్రమాదం

**-పలువురికి గాయాలు**



ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మంజిల్లా పెనుబల్లి మండలం కొత్తలంకపల్లి వద్ద జాతీయ రహదారిపై బస్సు ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని చెక్కపల్లి నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన కెవిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు కొత్త లంకపల్లి సమీపంలో రైల్వే బ్రిడ్జిని ఢీకొట్టి పల్టీలు కొట్టింది. 36 మంది ప్రయాణికులు ఉండగా పది మందికి గాయాలయ్యాయి. ఇందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బస్సు ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. వివిం బంజర పోలీసులు సకాలంలో స్పందించి ప్రయాణికులను బయటకు తీసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం లేదు. గాయపడిన వారు సత్తుపల్లి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# రాపల్లి స్టేజి వద్ద లారీ బోల్తా



ప్రజాపక్షం/ ఖమ్మం : రాపల్లి స్టేజీ వద్ద లారీ బోల్తా పడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. నాగపూర్ అమరావతి హైవే నిర్మాణానికి ఫ్లైయాష్ బ్రిక్స్ తరలిస్తున్న ఈ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదానికి గురైంది. బోనకల్ క్రాస్ రోడ్డు దాటిన తర్వాత రాపల్లి వద్ద లారీని వెనక్కు తిప్పే క్రమంలో పల్టీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ వినోద్ లారీలో ఇరుక్కుపోయాడు. స్థానికులు డ్రైవర్‌ను రక్షించారు.

# పంటల బీమాను అమలు చేయండి

**-అదనపు కలెక్టర్‌కు వినతి**



ప్రజాపక్షం/ ఖమ్మం : రైతు భరోసాను ఖాతాల్లో జమ చేయాలని, పంటల బీమాను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. నకిలీ విత్తనాలు, క్రిమి సంహారక మందుల కల్తీని అరికట్టడంతో పాటు రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉండాలని ముఖ్యంగా రైతు భరోసా కేవలం రెండు ఎకరాల వరకే రైతుల ఖాతాల్లో జమ చేశారని మిగిలిన మొత్తాన్ని కూడా వెంటనే జమ చేసేలా చూడాలని వినతి పత్రంలో కోరారు. ఇప్పటికే సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోకుండా పెట్టుబడులు తగ్గేవిధంగా రసాయనిక ఎరువులు, పురుగుమందుల ధరలు తగ్గించడంతో పాటు యాప్ ద్వారా యూరియా అందించే పద్ధతిని రద్దు చేయాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ప్రజల వినతులను పరిష్కరించాలి : కలెక్టర్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : అధికార్లపై ఉన్న నమ్మకంతో ఇక్కడిదాకా వచ్చి వినతి పత్రాలు సమర్పించే ప్రజల వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో ప్రజావాణికి హాజరైన ఆయన జిల్లా నలు మూలల నుండి తరలివచ్చిన ప్రజల విన్నపాలు స్వీకరించారు. అనంతరం వాటిని పరిశీలించి సంబంధిత శాఖలకు బట్వాడా చేశారు. త్వరితగతిన పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని పరిష్కారానికి నోచుకోని వాటిపై సమగ్ర నివేదికలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలి



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఈ నెల 21న జిల్లాలో నిర్వహించనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 1128 మంది అభ్యర్థులు నాలుగు పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారని, మ.2 గం. నుండి సా.5.15 గం.ల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.